29.9.1995 శుక్రవారం 12 పేజీలు సంపుటి:67 సంచిక:37 విడిప్రతి రూ. 2.00 లు Phone: 27354 Regd. No. HNL 18

# జమీన్‌రైతు






స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు జీవప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి

### మంత్రివర్గ విస్తరణ వెనక్కు పోయే కొద్దీ....

# నవ్వుల పాలౌతున్న చంద్రబాబు

రాష్ట్ర మంత్రి వర్గ విస్తరణ వినాయకుడి పెండ్లి చందంగా వుంది. "అసెంబ్లీ సమావేశాల ముందు... వెనుక... ఢిల్లీ పర్యటన నుంచి రాగానే... 16 తేది.... 18 తేది.... వంటి గడువులు. వూహాగానాలు చాలానే గడిచి పోయాయి. ఇప్పుడు తాజాగా విజయ దశమి అంటున్నారు. ఆ తర్వాత దీపావళి మంచి ముహూర్త మంటారేమో తెలియదు. మంత్రి వర్గం పేరు వింటేనే పగటి పూట పీడ కలలు వచ్చేస్తున్నాయి ముఖ్యమంత్రికి; అందులో వేలు పెడితే కందిరీగల తుట్టెను కదిలించి నట్లవుతుందని భయ పడుతున్నారు; ఆ తుంటరి పురుగులు జుమ్మని ముసురుకొని, వళ్లంతా కుట్టి పెడతాయని జంకు తున్నారు.

నిజమే కదా మరి? ఎమ్మెల్యేలు. కంది రీగల కంటే ప్రమాద కారులుగా కన్పిస్తున్నారు. ఆయన ప్రక్కన 180 మంది వుంటే అందులో వంద మందికి లైటుంటే కారు కావాలి! ఇవ్వకుంటే రచ్చ చేసేట్లున్నారు. అలిగే చిట్టి తమ్ముళ్లను ప్రియమార చేరదీసి,




ప్రేమగా అసమ్మతి తాయిలం తిన్పించ డానికి ఎన్టీఆర్ తలుపులు తెరుచుకొని కూర్చొని వున్నారు. మామకు చెలగాటం, అల్లుడికి ప్రాణ సంకటంగా వుంది పరిస్థితి. మహా అయితే 30 మందికి మాత్రమే ఇవ్వగలరు. మామ మాయ మాటలకు భ్రమసి తతిమా 150 లో 40 మందో 50 మందో అటు జారుకుంటే తన పదవీ మాంగల్యపు తాడు పుటుక్కున తెగి, రాజకీయ వైధవ్యం సంప్రాప్తిస్తుంది. ఆ వూహ భరించ లేకున్నారు చంద్రబాబు. అందువల్లే మంత్రి వర్గ విస్తరణను నిరవధికంగా వాయిదా వేసుకొంటూ పోతున్నారు.

అట్లని ఎంత కాలం రోజులు నెట్ట గలడు? ఎల్ల కాలం అబద్ధాలు చెప్పి, వాయిదాలు వేసి పరిపాలన సాగించడం కష్టం. కానున్నది కాక మానదన్న నిజం గ్రహించి, గుండె దిటవు చేసుకొని ఏదో ఒక రోజు అందరిలో కొందరికైనా మంత్రి పదవు లనబడే తీపి భాజాలు తిన్పించి తీరాలి. అందులోనూ తోడల్లుడు డాక్టర్ వెంకటేశ్వర రావు - కుందేటి పిక నోట కరవ డానికి పొదచాటున మాటు వేసిన తోడేలు వలె కాచుకొని కూర్చుని వున్నాడు. వైస్రాయ్ హోటల్ విడిది సమయంలో ఏదో అవసరం కొద్దీ చంద్రబాబు ఆయనకు ఉప ముఖ్య మంత్రిత్వం ఆశ పెట్టారు. ఇచ్చిన మాట నిలబెట్టుకొనే సత్య హరిశ్చంద్రుల నాటి సత్తె కాలమా ఇది? అది తప్పటమే ఈనాటి లోక ధర్మం. అప్పుడేదో చెప్పాడని, ఇప్పుడు ఉప

కొరవ 11 పేజీలో


4.10.95 తేది

## శుభారంభం

ఉదయం 9.00 - 11.00 గంటల మధ్య

మద్రాసు నగరంలో పలు రంగాల్లో పేరెన్నికగన్న

నిర్మల, వారి ఆధ్వర్యములో

పట్టణములో ప్యారిస్ కార్నర్ నడిబొడ్డులో, హైకోర్టు, బస్టాండు, సెంట్రల్ రైల్వేస్టేషన్‌కు అతి సమీపంలో



## నిర్మల హోటల్ ఏ.సి.

వెజిటేరియన్ & నాన్‌వెజిటేరియన్

146, బ్రాడ్వే, లోన్‌స్క్వేర్‌పార్కు, మద్రాసు 600 108. ఫోన్:560061



నెల్లూరు రుచులతో కమ్మని పలు రకాల ఆంధ్రా వంటకాలతో పసందైన వెజిటేరియన్, నాన్ వెజిటేరియన్ భోజన హోటల్. సాయంకాలం చైనీస్ వంటకాలు మా ప్రత్యేకత. మీరు మద్రాసు వచ్చినప్పుడు ఒక పర్యాయం విచ్చేసి మా ఆతిథ్యం స్వీకరించండి.

పార్శిల్స్‌కి స్పెషల్ కౌంటర్

# రూపాయి విలువ తగ్గినా భయపడాల్సిన పనిలేదు

రూపాయి విలువ హఠాత్తుగా తగ్గి పోవటం వ్యాపార వర్గాలను ఆశ్చర్య పరుస్తోంది. రెండేళ్లకు పై నుంచి డాలర్‌తో రూపాయి మారక విలువలో ఎటు వంటి మార్పు రాలేదు. రూ. 31.50ల వద్ద స్థిరంగా నిల్చింది. కొన్ని కొన్ని సందర్భాలలో రూపాయి విలువ పెరిగింది తప్ప తగ్గలేదు. అటువంటిది, వున్నట్లుండి రూపాయి విలువ క్షీణించి, డాలర్ ఖరీదు 35 రూపాయలకు పెరిగి పోవడంతో ఆ మార్పును జీర్ణించు కోవడానికి వ్యాపార వర్గాలకు కొంత సమయం పట్టేట్టున్నది.

గత రెండు సంవత్సరాలుగా దేశంలో విదేశీ మారక ద్రవ్య నిల్వలు పెరిగి పోతున్నాయి; ఒక దశలో 21 బిలియన్ డాలర్లు, అంటే అప్పటి విలువలో 73 వేల కోట్ల రూపాయలకు చేరుకున్నాయి. దీనివల్ల పెట్టుబడులు పెరిగాయి. అయితే ఈ పరిస్థితికి మొన్న జనవరిలో బ్రేక్ పడింది. దేశం నుంచి ఎగుమతులు తగ్గి, దిగుమతులు అధికం కావడంతో విదేశీ మారక ద్రవ్యం నిల్వల్లో రెండు బిలియన్ డాలర్లు (7వేల కోట్ల రూపాయలు) హరించుక పోయాయి. పరిశ్రమల పై పెట్టుబడులు తగ్గినాయి. ఈ మార్పుల ప్రభావం రూపాయి విలువ పై పడింది.

35 రూపాయల దగ్గర స్థిరపడితే రూపాయి విలువ క్షీణత గురించి పెద్దగా భయపడ వలసిన పనిలేదు. ఇప్పటికి తగ్గిన విలువ కేవలం 10 శాతం మాత్రమే. చాలా సంవత్సరాలుగా దేశంలో ద్రవ్యోల్బణం 8 నుంచి 10 శాతం మధ్య వుంది. 10 శాతం ద్రవ్యోల్బణం అంటే వస్తువుల ధరలు 9 ఏళ్ల కొకసారి రెట్టింపుగా పెరుగు తాయని అర్థం. శాస్త్రం ప్రకారం ఇది నిజమే కాని, ప్రభుత్వం చెప్పే ద్రవ్యోల్బణం లెక్కలకు, వాస్తవంలో మనం ఎదుర్కొంటున్న ధరల పెరుగుదల సమస్యకు పొంతన లేదు. అమెరికాలో ద్రవ్యోల్బణం శాతం కేవలం నాలుగు. 1950 నుంచి 95 మధ్య

**డాక్టర్ ఎ.దుర్గాప్రసాద్**

కాలంలో, అంటే 45 సంవత్సరాల సుదీర్ఘ కాలంలో అక్కడి వస్తువుల ధరలు కేవలం 5 రెట్లు పెరిగాయి. దాని అర్థం వారి డాలరు కొనుగోలు శక్తి చాలా కొద్ది పరిమాణంలో మాత్రమే క్షీణిస్తుందన్న మాట. అదే కాలంలో మన రూపాయి విలువ 33 రెట్లు పడి పోయింది. రూపాయికి కొనుగోలు శక్తి లేక పోవటంతో 1965 నుంచి ఎగుమతులు క్షీణించి, దిగుమతులు పెరిగి, రిజర్వు బ్యాంకు వద్ద అమెరికన్ డాలర్ల నిల్వలు లేకుండా పోయాయి. ఈ పరిస్థితిలో పూర్కదాదక, 1966 లో రూపాయి విలువను మూడింట రెండు వంతులు (66 శాతం) తగ్గించింది ప్రభుత్వం. మన్ మోహన్ సింగ్ ఆర్థిక సంస్కరణల్లో భాగంగా 1992 లో రూపాయి విలువను రెండు సార్లు గణనీయంగా తగ్గించారు. ఇప్పుడు రిజర్వు బ్యాంకులో వున్న డాలర్ల నిల్వలు ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడానికి, ద్రవ్య సరఫరాను తగ్గించ డానికి సరిపోతాయి. అందువల్ల ఆందోళన చెందన వసరం లేదు.

ఇప్పటి రూపాయి విలువ క్షీణత ప్రభావంతో ఎగుమతులు చేసే కంపెనీలు పుష్కలంగా లాభాలార్జించ గల్గుతాయి; దిగుమతుల పై ఆధార పడిన పరిశ్రమలు అదనపు ఆర్థిక భారాన్ని భరించ వలసి వస్తుంది. 1996 మార్చి ఆఖరు ఫలితాలలో ఈ ప్రభావాలు వ్యక్త మౌతాయి.

షేర్ మార్కెట్‌లో షేర్లు కొనే వారు ఎగుమతులు చేసే కంపెనీలను ఎంపిక చేయడం మంచిది. దిగుమతులు ఎక్కువగా వున్న కంపెనీల పట్ల అప్రమత్తంగా వ్యవహ రించాలి. అమెరికా అధ్యక్ష ఎన్నికలు పూర్తయ్యే వరకు అమెరికన్ డాలరు బలంగానే వుంటుంది. రూపాయి విలువ తిరిగి పెరిగే అవకాశం లేదు.


National నిప్పో స్పెషల్




నిప్పో స్పెషల్ ఎప్పుడూ సరికొత్తగా 'టాప్‌సీల్'తో నాణ్యతకి సంబంధించిన I.S.I చిహ్నంతో వస్తుంది. టాప్‌సీల్ వున్న మొట్టమొదటి పేపర్ క్లాట్ బ్యాటరీ నిప్పో స్పెషల్. ప్రపంచ ప్రసిద్ధి చెందిన మట్సుషిట ఎలక్ట్రిక్ -జపాన్‌వారి (నేషనల్ పానసోనిక్ టెక్నిక్స్ ప్రొడక్ట్స్ తయారీదారులు) సాంకేతిక విధానంతో తయారు చేయబడి, అత్యుత్తమంగా పనిచేస్తుంది. దీర్ఘకాలం మన్నుతుంది.

National నిప్పో

ప్రపంచ ప్రసిద్ధి చెందిన
జపాన్‌లోని మట్సుషిటా ఎలక్ట్రిక్‌వారి
సాంకేతిక విధానంతో తయారుచేయబడింది.



**కుర్చీలు బహిరంగవేలం**

మా క్లబ్‌వి 'S' టైపు కుర్చీలు మరియు ఇనుప కుర్చీలు 1.10.95 తేది ఆదివారం సాయంత్రం 6 గంటలకు వేలం వేయబడును. ఆసక్తి గలవారు పాడుకొన వచ్చును.

**ఎస్. శివకుమార్‌రెడ్డి - కార్యదర్శి**
నెల్లూరు క్లబ్ - నెల్లూరు -3.



**ఇల్లు అమ్మబడును**

నెల్లూరు పట్టణములోని బాలాజీ నగర్‌లో సుమారు 48 అంకణముల స్థలములో కట్టబడిన ఇల్లు అమ్మబడును.

వివరములకు
**బి. సత్యనారాయణ**
31-74, 16వ అడ్డరోడ్డు
బాలాజీనగర్, నెల్లూరు- 524 002.


**పులివెందుల మున్సిఫ్ కోర్టులో**

E.P. 217/89 : O.S. 137/76

గంగిరెడ్డి నారాయణరెడ్డి చనిపోయి నందున ఇతని వారసులు గంగిరెడ్డి రామిరెడ్డి మరియు ఇతరులు
-డి.హెచ్.ఆర్.

మరియు

వెన్నపూస నారాయణరెడ్డి చనిపోయినందున ఇతని వారసులు

R2 - వెన్నపూస చంద్రావతమ్మ. D/o. లేట్ నారాయణరెడ్డి

R3 - వెన్నపూస చంద్రకాంతమ్మ. D/o. లేట్ నారాయణరెడ్డి

R4 - వెన్నపూస చెన్నకృష్ణారెడ్డి. S/o. లేట్ నారాయణరెడ్డి

R5 - వెన్నపూస వెంకటమ్మ. W/o. లేట్ నారాయణరెడ్డి

వీరందరూ వెలిదండ్ల గ్రామ వాస్తవ్యులు. లింగాల మండలి

పై కోర్టులో పై రెస్పాండెంట్లకు Sale Noticeకు గాను వాయిదా 9.10.95 న ఉన్నది. E.P. షెడ్యూలు ఆస్తి Sale Noticeకు ఆక్షేపణలున్న తెలుపు కొనవచ్చును.

**జి. ప్రభాకరశాస్త్రి**
అడ్వకేటు, పులివెందుల

# స్వంత కాళ్ళపై నిలవాలని రోశయ్య ఆరాటం!

## తీరు మారకుంటే తోక కత్తిరించాలని మాజీ పెద్దల ఆలోచన

రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా కె. రోశయ్య వ్యవహరిస్తున్న తీరు పట్ల ఆ పార్టీ సీనియర్ నాయకులు పెదవి విరుస్తున్నారు. రోశయ్య గనుక తన ధోరణిని మార్చుకోక పోయినట్లయితే "అసలుకే ఎసరు" పెట్టక తప్పదని సీనియర్లు హెచ్చరిస్తున్నారు. మాజీ ముఖ్య మంత్రులు శ్రీ కోట్ల విజయ భాస్కర రెడ్డి, నేదురుమల్లి జనార్ధన రెడ్డి ఆశీస్సులతో అధ్యక్ష పీఠం ఎక్కిన రోశయ్య గతం మరచి ఒంటెద్దు పోకడ పోతుండటంతో ఆ రెండు వర్గాలకు చెందిన నాయకులు రోశయ్య పట్ల ధుమ ధుమ లాడుతున్నారు. విజయ భాస్కర రెడ్డికి అత్యంత సన్నిహితుడైన మాజీ మంత్రి ఎం.వి. మైసూరా రెడ్డి ఇప్పుడు రోశయ్యతో తీవ్రంగా విభేదిస్తున్నాడు. రోశయ్య వైఖరిని ఆయన కోట్ల వారి దృష్టికి కూడా తీసుకు వెళ్లాడు. పార్టీ అధ్యక్షుడి పగ్గాలు చేత పట్టాక రోశయ్య క్రమంగా కోట్ల వారిని పక్కన బెట్టినట్లు వ్యవహరిస్తుండటంతో కోట్ల కూడా రోశయ్య పట్ల కోపంగా వున్నారట. నిన్న మొన్నటి దాకా చెట్ట పట్టాలు పట్టుకొని నడచిన మాజీ మంత్రి డి.కె. సమర సింహారెడ్డి కూడా ఇప్పుడు రోశయ్యకు బాగా దూరంపై కాలు దువ్వుతున్నాడు. రాష్ట్రంలో వచ్చే ఎన్నికల నాటికి తానొక్కడే మహా నాయకుడిగా మిగిలి పోవాలన్న తపనతో రోశయ్య తమను అణగ దొక్కే కార్యక్రమంలో వున్నాడన్నది మాజీల అభియోగం. పదువుల్లేక మాజీలంతా చెట్టుకొకరు, పుట్టకొకరుగా వున్నారు. కనీసం పార్టీ పరమైన నిర్ణయాలైనా జిల్లాల వరకు తమను సంప్రదించక పోతే భవిష్యత్తులో తమ ఉనికే గల్లంతయ్యే ప్రమాదం వుందని మాజీ మంత్రులంతా ఆందోళన చెందుతున్నారు. అయితే రోశయ్య మాత్రం అస్మదీయ సూత్రాన్ని పాటించి జిల్లా స్థాయిలో తన సొంత రాజ్య స్థాపనకు సిద్ధం కట్టాడట. జిల్లాలో రెండు గ్రూపులున్న చోట పిట్ట పోరు పిట్ట పోరు పిల్లి తీర్చినట్లు తన సొంత బుర్ర ఉపయోగించడం రెండు వర్గాలకు నచ్చటం లేదు. రోశయ్య తన ధోరణి మార్చుకోక పోతే తాము వేరే గూటిని చూసుకోవాల్సి వస్తుందని హెచ్చరించడంతో పాటు మాజీలు అడపా దడపా ఎన్టీ రామారావు గడప తొక్కుతున్నారు. పాపం రోశయ్యది జాత్రు పీక్కుందామన్న వీలు లేని పరిస్థితిగా వుంది. కాగా నేదురుమల్లి జనార్దన రెడ్డితో రోశయ్య సంబంధాలు మామూలుగానే వున్నప్పటికీ నేదురుమల్లికి అత్యంత ఆప్తుడైన సి.ఎల్.పి. నాయకుడు పి. జనార్దన రెడ్డితో రోశయ్య బహిరంగ యుద్ధానికి సిద్ధమయ్యాడు. రాష్ట్రంలో ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ఉనికిగా వున్న నామ మాత్రపు సి.ఎల్.పి.ని తన శక్తి సామర్థ్యాలతో ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చిపెట్టి రాష్ట్ర స్థాయిలో నాయకుడిగా ఎదుగుతున్న పి. జనార్దన రెడ్డి పట్ల రోశయ్య కినుక వహించటం సమంజసమే. రేపు ఎటు పోయి ఎటు వచ్చినా పి. జనార్దన రెడ్డి తనకు అడ్డంకిగా మారతాడన్న అనుమానం రోశయ్య బుర్రను తొలుస్తున్నది. కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ కూడా పిసిసిలో అంతర్భాగమేనని, సి.ఎల్.పి. నాయకుడు పిసిసి అడుగులకు మడుగు

### పిసిసిలో పెచ్చరిల్లుతున్న కుమ్ములాటలు

లొత్తాల్సిందేనని రోశయ్య ఉవాచ. అయితే స్వతంత్ర వ్యవస్థగా వుండాల్సిన సి.ఎల్.పి. పిసిసి తొత్తుగా వుండటం మంచిది కాదన్నది పిజెఆర్ అభిప్రాయం.

### వివాదా ...బిలో జిల్లా ఇన్‌ఛార్జ్‌లు

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో మహిళలు, దళితులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల పై జరుగుతున్న అరాచకాలకు వ్యతిరేకంగా శాసన సభలో తమ వాణిని వినిపించేందుకు వీలుగా సి.ఎల్.పి. తరఫున జిల్లాకొక ఎమ్మెల్యేను ఇన్‌ఛార్జిగా నియమించారు. ఈ నిర్ణయాన్ని రోశయ్య తీవ్రంగా వ్యతిరేకించటంతో పాటు ఇటు వంటి నిర్ణయాలు తీసుకునే అధికారం సి.ఎల్.పి. నాయకుడికి లేదని, ఒక్క పిసిసి మాత్రమే ఈ విధమైన నియామకాలు చేయాలని రోశయ్య అంటున్నాడు. అలా వీలు కాదంటే రేపు జిల్లా అధ్యక్షుల్ని కూడా పి. జనార్ధన రెడ్డినే నియమించు కోమనండి అంటూ రుసరుస లాడుతున్నాడట. పి. జనార్ధన రెడ్డి మాత్రం రోశయ్య అభ్యంతరాన్ని ఖాతరు చేయక తన ధోరణిలోనే ముందు కెళ్తున్నాడు.

ఇలా వుండగా ప్రచార కార్యదర్శి హోదాలో ద్రోణంరాజు సత్యనారాయణ స్వతంత్రంగా జిల్లాల్లో వేలు పెట్టడం కూడా రోశయ్యకు గిట్టడం లేదు. అన్ని వర్గాలను కూడ గట్టుకొని పార్టీని ముందుకు నడిపిస్తాడన్న నమ్మకంతో రోశయ్యకు పిసిసి కిరీటం పెడితే ఈ విధంగా ఒంటెద్దు పోకడగా వ్యవహరించడం పార్టీ శ్రేయస్సుకు మంచిది కాదని సీనియర్లు నెత్తి నోరు బాదు కుంటున్నారు.

## స్మృత్యంజలి

మా అబ్బాయి

**గోసు వెంకటసుబ్బారెడ్డి**

ఇరవై ఒకటవ వర్ధంతి: 25.9.95



నీ జ్ఞాపకాలను తలచుకొని నీవు లేని ఈ లోకాన్నుండి నీ ఆత్మశాంతికై చిరకాల జన్మరాహిత్యముగా నీవు దైవ సన్నిధిన చిరశాంతితో వుండ వలెనని అనుక్షణము ప్రార్థిస్తూ

జి. రమణారెడ్డి, సుమిత్రమ్మ - తల్లిదండ్రులు
రిటైర్డ్ డిప్యూటీ తహశీల్దారు
మరియు కుటుంబసభ్యులు
ఫత్తేఖాన్‌పేట, నెల్లూరు


## తృతీయ వార్షికోత్సవం



ప్రారంభించిన అనతికాలంలోనే సింహపురీయుల ఆదరాభిమానాలు పొంది అభివృద్ధి పథం వైపు పురోగమిస్తూ ఖాదీ వస్త్ర ప్రపంచానికే తలమానికంగా నిలచిన

## శ్రీ ఖాదీ ఎంపోరియం

ట్రంకరోడ్డు, ఎ.సి. సెంటర్, నెల్లూరు. ఫోన్:23709

5.10.1995 తేది తృతీయ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభసందర్భంలో ఆదరించి ప్రోత్సహిస్తున్న ఖాతాదారులు, మిత్రులకు హృదయపూర్వక కృతజ్ఞతాంజలులు

**స్పెషల్ డిస్కౌంటు 20%**

గాంధీ జయంతి మరియు తృతీయ వార్షికోత్సవం శుభసందర్భంగా
ఖాదీ, ప్యూర్ శిల్కు, ఫర్నిషింగ్‌లపై స్పెషల్ డిస్కౌంటు

**1.10.95 నుండి 10.10.95 వరకు**


... Offset Printed at Navayara Paper Products (I) ltd., NELLORE